నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
# సూర్య
www.suryaa.com
## ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 17 డిసెంబర్ 2024 పేజీలు 8


వాటర్ రిజర్వాయర్‌ను...

# అందుబాటులోకి తీసుకురండి

### నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు వాటర్ రిజర్వాయర్‌లో నీరును త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 40వ డివిజన్, భవానిపురం లారీ స్టాండ్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 2

# ఘనంగా ఎంసీసీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు




- విజేత బేగ్ 11, రన్నరప్ హాసీం 11 టీమ్స్‌ను అభినందించిన మంత్రి కొల్లు రవీంద్ర
- భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తాం
- త్వరలోనే వాలీబాల్ టోర్నీకి సన్నాహాలు చేస్తున్నామన్న కొల్లు పునీత్

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోబుల్ కాలేజీ మైదానంలో అత్యంత ఉల్లాసంగా సాగిన ఎంసీసీ క్రికెట్ టోర్నీ ఘనంగా ముగిసింది. 17 రోజులు, 65కి పైగా టీముల మధ్య హోరా హోరీగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ మ్యాచ్‌తో ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో హాసీం 11 టీం బేగ్ లెవెన్ టీం తలపడ్డాయి. తొలి ఇన్నింగ్స్ వచ్చిన బేగ్ లెవెన్ టీం నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 250 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్ వచ్చిన హాసీం టీం 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేశారు. బేగ్ 11 టీం 59 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్ర కుమారుడు కొల్లు పునీత్ మాట్లాడుతూ.. 2016లో స్పర్శ స్కూల్ ఏర్పాటు చేసి చిన్న పిల్లలకు ఫిజియో థెరపీ, స్పీచ్ తెరఫీతో అండగా నిలిచాం. అవసరమైన మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్ధిక సాయం అందించాం. కరోనా సమయంలో పేదలకు ఇళ్ల వద్దకు వెళ్లి ఆహారం అందించాం. ప్రతి రోజూ సగటున 100 మందికి పైగా ఆహారం పంపిణీ చేస్తూ వచ్చాం. పేదలకు అండగా నిలవాలనే లక్ష్యంతోనే అడుగులు వేశాం. యువత అండగా నిలిస్తే మరింత మందికి సాయం చేయగలమనేది మా లక్ష్యం. యువతను క్రీడల వైపు ఆకర్షితుల్ని చేయాలనే లక్ష్యంతో ఇప్పుడు ఎంసీసీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించాం. ఇప్పుడు క్రికెట్ టోర్నమెంట్ మాదిరిగా.. త్వరలోనే వాలీబాల్ టోర్నీ సహా అన్ని రకాల క్రీడల్లో కూడా పోటీలు నిర్వహించాలని భావిస్తున్నాం. తద్వారా నియోజకవర్గం నుండి.. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో 2లో



## ప్రజా సేవకు అంకితమైన నాయకులకు
# చెరగని ముద్ర

### రంగ విగ్రహావిష్కరణ సభలో వక్తలు

**పామర్రు డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** ప్రజాసేవకు అంకితమైన నాయకులు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేసుకుంటారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా వంగవీటి మోహనరంగా నిలుస్తారని పేర్కొన్నారు. సోమవారం పామర్రు మండలంలోని పెదమద్దాలి, పామర్రు లలో వంగవీటి మోహన రంగ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, మిగతా 2లో...

# నేడు రాష్ట్రపతి పర్యటన

### మంగళగిరి ఏయిమ్స్ ప్రదమ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరు
### బందోబస్తు విధులపై పోలీస్ అధికారులు, సిబ్బందికి సీపీ దిశానిర్దేశం



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఈ 17న మంగళగిరి ఏయిమ్స్ ప్రదమ స్నాతకోత్సవ కార్యక్రమానికి ప్రెసిడెంట్ అఫ్ ఇండియా (రాష్ట్రపతి) ద్రౌపది ముర్మూ హాజరవుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రపతి ది 17.12.2024 వ తేదీన ఉదయం గన్నవరం విమానాశ్రయంలో దిగి అక్కడ నుండి రోడ్డు మార్గం గుండా విజయవాడ మీదుగా మంగళగిరి ఏయిమ్స్ చేరుకుంటారు అదేవిధంగా సాయంత్రం కార్యక్రమం ముగిసిన అనంతరం విజయవాడ మీదుగా గన్నవరం విమానాశ్రయంకు చేరుకుంటారు. ఈ నేపధ్యంలో సోమవారం నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఇతర పోలీసు అధికారులతో కలిసి సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్‌లో పోలీ స్ అధికారులు, సిబ్బందికి బందోబస్త్ విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సిబ్బందితో మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ మంగళగిరి ఏయిమ్స్ ప్రదమ మిగతా 2లో...



## రాష్ట్రపతి పర్యటనకు
# పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**గన్నవరం, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** ఈ నెల 17న మంగళవారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్( ఎయిమ్స్) స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లను సోమవారం విమానాశ్రయం ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులతో సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## వాటర్ రిజర్వాయర్‌ను అందుబాటులోకి తీసుకురండి

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1500 కిలో లీటర్ల సామర్థ్యం గల వాటర్ రిజర్వాయర్‌ను త్వరితగతిన ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, శానిటరీ ఆఫీస్‌లోని మరమ్మతులను త్వరితగతిన పూర్తిచేయాలని, అవుట్ ఫాల్ డ్రైన్ సరిగ్గా లేకపోవడం గమనించి అతి త్వరగా కట్టించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో 40 డివిజన్ కార్పొరేటర్ యరడ్ల అంజనేయ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ శివ రాంప్రసాద్, ఇంజనీరింగ్ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎంసీసీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు



క్రీడా కారుల్ని తయారు చేయాలనుకుంటున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కొల్లు పునీత్ పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే, ఏపి ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ, సెల్ఫోనే జీవితమే, డిజిటల్ కే అంకితమవుతున్న తరుణంలో మచిలీపట్నంలో క్రికెట్ టోర్నమెంట్ పెట్టి నెల రోజుల పాటు నిర్వహించడం సాధారణ విషయం కాదన్నారు. 60 టీములతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన టీములు పాల్గొన్నాయన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కువ సేపు ఆడేది క్రికెట్ మ్యాచేనన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర కొల్లు ఫౌండేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిం చాలని మనసా వాచా కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షుడు హ హసీం బేగ్, జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జి బండి రామకృష్ణ, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ లంకే నారాయణ ప్రసాద్, జనసేన నాయకుడు గడ్డం రాజు, టీడీపీ నాయకుడు లంకే శేషగిరి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రపతి పర్యటన



స్నాతకోత్సవ కర్యక్రమానికి హాజరవుతున్నారు. వీరు గన్నవరం విమానాశ్రయంలో దిగి అక్కడ నుండి రోడ్డు మార్గం గుండా విజయవాడ మీదుగా మంగళగిరి ఏయిమ్స్ చేరుకుంటారు. అదేవిధంగా సాయంత్రం కార్యక్రమం ముగిసిన అనంతరం విజయవాడ మీదుగా గన్నవరం విమానాశ్రయం కు చేరుకుంటారు ఈ నేపధ్యంలో గూడవల్లి నుండి వారధి వరకు సుమారు 16 కిలోమీటర్ల మేర రూట్ బందోబస్త్ నిర్వహించాల్సి ఉంటుంది. కావున బందోబస్తులో పాల్గొనే అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, అన్ని శాఖల సమన్వయంతో బందోబస్త్ నిర్వహించాలని, అదేవిధంగా పోలీసు సిబ్బంది వారికి కేటాయించిన పాయింట్లు యందు అప్రమత్తంగా ఉండాలని ఇతరులు వెల్లవలసిన మార్గాలును నిర్దేశిస్తూ చెప్పవలెనని ఎక్కడైనా వాహనాలు బ్రేక్ డౌన్ అయినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ కు గాని పై అధికారులుకు గాని వెంటనే తెలియపర్చవలెను అని తెలియజేశారు. ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని అందరూ అంకితభావంతో పనిచేసి ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు కె.ఉమా మహేశ్వర రాజు, ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, ఏ.డి.సి.పి.లు ఎం.రాజారావు, ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, బందోబస్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్రపతి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతికి గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర అధికారులు స్వాగతం పలకనున్నారు. విమానాశ్రయంలో ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి ప్రోటోకాల్ విధులలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను కోరారు.

# ప్రజా సేవకు అంకితమైన నాయకులకు చెరగని ముద్ర





(మొదటిపేజీ తరువాయి)

పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్, వంగవీటి రంగా తనయుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, మాజీ ఎమ్మెల్యే వంగవీటి చలపతిరావు కుమారులు మేఘనాథ్, శ్రీనివాస ప్రసాద్, పామర్రు నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా మరణించి దాదాపు 30 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నారని, ప్రజాసేవకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. రంగా ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేసేందుకు తాము కూడా ముందుంటామన్నారు. పెదమద్దాలి, పామర్రు గ్రామాలలో అభిమానుల కోలాహలం నడుమ రంగా విగ్రహాలను ఆవిష్కరించారు. అంతకుముందుగా స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కార్యాలయం వద్ద నుండి అతిథులను భారీ ర్యాలీతో అభిమానులు సభాస్థలికి తోడ్కొని వచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, రంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, శాఖాధిపతులు సంయుక్త పరిశీలన నిర్వహించారు. అందులో భాగంగా నాల్గవ డివిజన్ లయోలా కాలేజ్ పరిసర ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి శాఖధిపతులే స్వయంగా ఫీల్డ్ లో దిగి ప్రతిరోజు సంయుక్త పరిశీలన చేయాలని తద్వారా ఒకరికొకరితో సమన్వయం ద్వారా ప్రజలకు ఎటువంటి సమస్యనైనా పరిష్కరించవచ్చని, నగర పరిధిలో ప్రతిరోజు శాఖాధిపతులు, సర్కిల్ పరిధిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, సచివాలయం పరిధిలో సానిటరీ, ఎమినిటీస్, ప్లానింగ్ సెక్రెటరీ సంయుక్త పరిశీలన చేయాలని కమిషనర్ ఆదేశించగా, శాఖధిపతులు సర్కిల్ ఆఫీసర్లు సచివాలయం సిబ్బంది ఫీల్డ్‌లో ప్రజల సమస్యలను తెలుసుకొని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ పర్యటనలు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్, ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన సాగు నీటి సంఘ అధ్యక్షులు




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్షులు సోమవారం జనసేన పార్టీలో చేరారు. స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోడూరు మండలం సాలెంపాలెం సాగునీటి సంఘ అధ్యక్షులు బడే భావన్నారాయణ, వీ.కొత్తపాలెం సాగునీటి సంఘ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, నాగాయలంక మండలం నంగేగడ్డ సాగునీటి సంఘ అధ్యక్షుడు బావిరెడ్డి రవీంద్ర, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, మోపిదేవి మండలం కే.కొత్తపాలెం సాగునీటి సంఘ అధ్యక్షులు మత్తి నాగమల్లేశ్వరరావు, మాజీ డీసీ వైస్ చైర్మన్ కాగిత రామారావు, మాజీ సొసైటీ డైరెక్టర్లు మల్ల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ సుబ్బారావు జనసేన పార్టీలో చేరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, మోపిదేవి మండల జనసేన అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, పూతబోయిన కరుణకుమార్, జనసేన పార్టీ నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, చల్లపల్లి పట్టణ జనసేన అధ్యక్షులు బొందలపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. 13 మందికి రూ. 11,48,417లను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందచేశారు. కోడూరుకు చెందిన కోట బ్యూలాకు రూ.23,970, పాశం నాగేశ్వరరావుకు రూ.1,30,794, శ్రీకాకుళంకు చెందిన జల్లిబల్లి ఝాన్సీకి రూ.81 వేలు, లంకపల్లికి చెందిన కనగాల శ్రీదేవికి రూ.84,928, చల్లపల్లికి చెందిన జంపాన కృష్ణమూర్తికి రూ.63,943, మంగళాపురానికి చెందిన పరిశే నిర్మలకు రూ.ఇరవై వేలు, రేమాలవారిపాలెంకు చెందిన నాదెళ్ల నవీన్ కుమార్ కు రూ.23,400, తుంగలవారిపాలెంకు చెందిన బచ్చు శ్రీనివాసరావుకు రూ.1,74,157, పాపవినాశనంకు చెందిన బోయిన గోపాలకృష్ణకు రూ.పది వేలు, పర్రచివరకు చెందిన అద్దంకి కోటేశ్వరరావుకు రూ.81,737, పులిగడ్డకు చెందిన మెండు వెంకటేశ్వరరావుకు రూ.2,01,687, పెద్దప్రోలుకు చెందిన మండవ రాధాకృష్ణమూర్తికి రూ.1,47,508, మాచవరం గ్రామానికి చెందిన నిజాంపట్నం శ్రీనివాసరావుకు రూ.1,05,343 ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మండలి వెంకట్రామ్, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమలోని వైష్ణవ ఆలయాలలో సోమవారం ఉదయం నుండి ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో కొలువై ఉన్న సంతాన వెంకటేశ్వర స్వామి ఆలయంలో సుప్రభాత సేవలతో ఉత్సవాలకు అర్చకులు నాంది పలికారు. స్వామివారికి పంచామృత గోక్షీర అభిషేకాలు చేసి విశేషంగా అలంకరించి పూజలు చేశారు. వికాస తరంగిణి భక్త బృందం సామూహికంగా వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు.స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలోనూ, గీతా మందిరంలో వేణుగోపాలస్వామి వారికి అభిషేకాలను జరిపించారు. కాగా శ్రీ గోదా రంగస్వామి వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఏర్పాటు చేసి విశేష పూజలు అలంకారాలు నిర్వహించారు. మహిళా భక్తులు తిరుప్పావై ప్రవచనాలను సామూహికంగా నిర్వహించగా, అర్చక స్వాములు దీవి నరసింహమూర్తి దీవి నరసింహ మూర్తి, బాలకృష్ణ ఆచార్యులు, అష్టోత్తర శత నామార్చనతో అర్చన నిర్వహించగా, భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అర్చకులు వితరణ చేయగా ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు భక్తులు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్నారు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, కాపాడుకోవాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఎం రాష్ట్ర నాయకులు వి. ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) 25వ జిల్లా మహాసభలో భాగంగా రెండో రోజైనా సోమవారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రం (మురాల రాజేష్ నగర్) లో ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతోనే నరేంద్ర మోడీ పావులు కదుపుతున్నారని, దానిలో భాగంగానే జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025 కి వంద సంవత్సరాలు పూర్తివుతున్న సందర్భంగా అప్పటికి రాజ్యాంగాన్ని మార్చాలననే లక్ష్యంతో నరేంద్ర మోడీ పని చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఏ పార్టీకి లేని ప్రత్యేకత కమ్యూనిస్టు పార్టీలకు ఉందని పేర్కొన్నారు. ప్రజలను చైతన్యపర్చడానికి ప్రణాళికలను రూపొందించేందుకు ఈ మహాసభలు దోహదపడతాయన్నారు. దివి తాలూకా ప్రాంతం లో కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో తల మానికమైన పోరాటాలు జరిగాయని, దాని ఫలితంగానే ఈ ప్రాంతం నుంచి కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. పోరాటాల ద్వారానే ప్రజలను చేతపరిచ గలమని, మార్క్సిజం లెనినిజం నిజం మాత్రమే అజే యమైనదని పేర్కొన్నారు. ప్రజా పోరాటాలలో మమేకమైన చోట కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం ఖాయమని, దానికి ఉదాహరణే శ్రీలంక లో కమ్యూనిస్టుల విజయమని తెలిపారు. కమ్యూనిష్టు పార్టీ నాయకులు ప్రజా పోరాటలు పెంపొందించడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని అడ్డు పెట్టుకుని ప్రజా స్వామ్యాన్ని కాల రాయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మోడీ ఎత్తు గడలను అడ్డుకునేందుకు వామ పక్ష పార్టీలు ఐక్య పోరాటలు కొన సాగించాలని పిలుపునిచ్చారు. బిజెపి కనుసనల్లోనే చంద్రబాబు పవన్ జగన్లు నడుస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టులు ఐక్యతతో ముందుకు వెళ్లాలని, వామపక్ష పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లి పార్టీని పటిష్టం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు ఎస్ పుణ్యవతి, రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబురావు, హరిబాబు, జిల్లా నాయకులు జయరాం డివి కృష్ణ, స్వరూప రాణి, లక్ష్మణ స్వామి, శీలం నారాయణరావు, యద్దనపూడి మధు, మహమ్మద్ కరీ ముల్లా తదితరులు పాల్గొన్నారు. తొలుత పార్టీ నాయకులు కార్యకర్తలు అమర వీరుల చత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు.

# పుష్ప 2 వైభవంతో జత చేసిన చక్ర గోల్డ్ టీ గొప్పతనాన్ని కనుగొనండి




**విజయవాడ, మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశంలో ఎక్కువ మంది అభిమానించే టీ బ్రాండ్, టాటా టీ చక్ర గోల్డ్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బ్లాక్‌బస్టర్ 'పుష్ప 2: ది రూల్'తో దాని ప్రత్యేక బేవరేజ్ భాగస్వామిగా చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యం 'ఘనం సినిమా థో ఘనం చాయ్' (గ్రాండ్ టీ విత్ గ్రాండ్ సినిమా) అనే ప్రచార నేపథ్యంతో టాటా టీ చక్ర గోల్డ్ బ్రాండ్, మహోన్నతమైన దక్షిణ భారత దేశం యొక్క బలం, తీవ్రత, గొప్ప సినిమా సంస్కృతి యొక్క భాగస్వామ్య విలువలకు జీవం పోసింది. ప్రచారంలో భాగంగా, పుష్ప 2 నుండి ప్రేరణ పొందిన ప్రత్యేక-ఎడిషన్ ప్యాక్‌లను బ్రాండ్ విడుదల చేసింది. పుష్ప 2 నేపథ్యంతో ముడిపడి ఉన్న పోటీలు, బహుమతులను అన్‌లాక్ చేసే క్యుఆర్ కోడ్‌ల వంటి అనేక అనుసంధానిత అంశాలను ఈ ప్రత్యేక ప్యాక్ కలిగి వుంది. ఇవి సినిమా, టాటా టీ చక్ర గోల్డ్‌తో వారి అనుబంధాన్ని మరింతగా పెంచుకుంటూ అభిమానులను మరింత సన్నిహితంగా ఉండేలా చేస్తాయి. ఫ్యానిజంతో అభిమానుల తో సంబంధాలను మైత్రీ మూవీ మేకర్స్‌తో పాటు టాటా చక్ర గోల్డ్ బ్రాండ్ తదుపరి స్థాయికి తీసుకువెళ్లింది, ఇది సినీ ప్రేమికులు కనెక్ట్ అవ్వడానికి, పోటీపడటానికి, అద్భుతమైన రివార్డ్‌లను గెలుచుకునే వేదికను అందిస్తుంది. "ఈ భాగస్వామ్యం దక్షిణ భారత సంస్కృతితో టాటా టీ చక్ర గోల్డ్ యొక్క లోతైన బంధాన్ని నొక్కి చెబుతుంది. బలం, ప్రామాణికతకు పర్యాయపదంగా నిలిచిన బ్రాండ్‌గా, ఈ లక్షణాలను ప్రతిబింబించే చిత్రం పుష్ప2లో భాగమైనందుకు మేము సంతోషిస్తున్నాము. సమిష్టిగా, మేము సాహసోపేత, లీనమయ్యే, నిజంగా మరచిపోలేని అనుభవాన్ని సృష్టిస్తున్నాము. ఈ ఏకీకరణ ద్వారా, మిలియన్ల కొద్దీ దక్షిణ భారత గృహాలకు బ్రాండ్‌ను చేరువ చేయడం, సినిమా, టీ పట్ల వారి శాశ్వతమైన ప్రేమను వేడుక చేసుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నామని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్రెసిడెంట్ - ప్యాకేజ్డ్ బెవరేజెస్ (భారతదేశం, దక్షిణాసియా) పునీత్ దాస్ అన్నారు. అభిమానుల అనుసంధానితను తదుపరి స్థాయికి తీసుకెళ్తూ, పోజ్ విత్ పుష్ప (#PoseWithPushpa) అంటూ డిజిటల్ కార్యక్రమం కూడా బ్రాండ్ ప్రారంభించింది, ఇది అభిమానులకు వ్యక్తిగతీకరించిన, చలనచిత్ర-శైలి పోస్టర్‌లను రూపొందించడానికి అనుమతించే అద్భుతమైన డిజిటల్ కార్యక్రమం. అధునాతన ఇమేజ్ బ్యాక్‌గ్రౌండ్ రిమూవల్ టెక్నాలజీతో కూడిన ఇంటరాక్టివ్ వెబ్ యాప్ ద్వారా, చలనచిత్ర ప్రేమికులు, అభిమానుల నడుమ ప్రతిధ్వనించే ప్రత్యేకమైన అనుభవాలను సృష్టించే విధంగా పుష్ప 2 ప్రపంచంలోకి అడుగు పెట్టండి. "పుష్ప యొక్క ప్రయాణం అనేది చక్ర గోల్డ్ వారసత్వంతో సంపూర్ణంగా సరిపోయే స్థిరత్వం, బలం, ఆశయం-గుణాల కథ. ఈ భాగస్వామ్యం ధైర్యం, దృఢ సంకల్పంల వేడుక. ఈ అద్భుతమైన భాగస్వామ్యం ద్వారా ప్రాణం పోసుకుంది. పుష్ప: ది రూల్ స్క్రీన్ పరిధిని దాటి ప్రతిధ్వనించటంతో పాటుగా, ప్రత్యేకమైన, అర్థవంతమైన మార్గాల్లో ప్రేక్షకులకు స్ఫూర్తి కలిగించటం పట్ల మేము సంతోషంగా వున్నాము " అని మైత్రీ మూవీ మేకర్స్ సీఈఓ అన్నారు. ఈ భాగస్వామ్యం పై వేవ్‌మేకర్ ఇండియా సౌత్ చీఫ్ క్లయింట్ ఆఫీసర్, ఆఫీస్ హెడ్ మాక్ మాచయ్య మాట్లాడుతూ, "టాటా టీ చక్ర గోల్డ్, పుష్ప 2 : ది రూల్ మధ్య ఈ సంచలనాత్మక భాగస్వామ్యం శక్తివంతమైన సారూప్యతను ప్రేరేపిస్తుంది, ఇది తెలుగు సినిమా యొక్క విద్యుదీకరణ శక్తిని, టీ కోసం ప్రాంతం యొక్క లోతైన అభిరుచితో మిళితం చేస్తుంది. ఈ భాగస్వామ్యాన్ని మేళవించినందుకు మేము గర్విస్తున్నాము, ఘనం జీవితాన్ని చూడటానికి సిద్ధంగా ఉండండి! " అని అన్నారు. చిత్ర విడుదలకు దారితీసే టీజర్‌లు, డిజిటల్ యాక్టివేషన్‌లు, రిటైల్ ప్రమోషన్‌లతో కూడిన పుష్ప 2 యొక్క శక్తిని ప్రతిబింబించే ప్రచారం కోసం అభిమానులు ఎదురుచూడవచ్చు.

# బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ హబ్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణలు




**పెడన, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారం తో పెడన ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లో వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పది, ఇంటర్, డిగ్రీ వరకు చదివి పాసైన లేదా తప్పిన అభ్యర్థులకు మూడు రకాల కోర్సులలో అనగా సెక్రటరీ, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, సీనియర్ బ్యూటి తెరపిస్ట్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సెక్రటరీ కోర్స్ నేర్చుకున్న వారికి కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న స్టెనోగ్రఫీ ఉద్యోగాల ఎంపికకు సంబంధించి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సంవత్సరానికి రెండు సార్లు నిర్వహించే పరీక్షలు రాసుకునే అవకాశం తోటు రాష్ట్రం లో కోర్టులు, వివిధ శాఖలో స్టెనోగ్రఫి ఉద్యోగాలకు అర్హత లభిస్తుందని, అలాగే కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ కోర్స్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు తో పాటు వర్క్ ఫ్రం హోం ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, అత్యంత ఖరీదు గల బ్యూటీషియన్ కోర్స్ ను హాబీగా లేదా స్వయం ఉపాధి అవకాశాలు కోసం శిక్షణ పొందవచ్చని ఈ కోర్సులు అన్ని పూర్తిగా ఉచితమని తెలిపారు. మచిలీపట్నం లో త్వరలో పూర్తికానున్న పోర్ట్ నిర్మాణం ద్వారా వివిధ రంగాలలో ఏర్పడే ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి స్థానిక నిరుద్యోగ యువత ఇటువంటి ఉచిత కోర్స్ లలో శిక్షణ పూర్తి చేసి ముందే సిద్ధంగా ఉండాలని, శిక్షణ కోర్సుల యొక్క పూర్తి వివరాలు కోసం సంస్థ కో ఆర్డినేటర్ బాబు వంగను 9440444033 లో సంప్రదించాలని కోరారు.





# ఉద్యోగాలు పోయి.. ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి

## ఆరోగ్య సహాయకులకు ఉద్యోగాలిచ్చి తక్షణమే ఆదుకోండి!

## మహిళా మంత్రుల దగ్గర మొరపెట్టుకున్న హెల్త్ అసిస్టెంట్లు

**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఆరోగ్య సహాయకులను ఉద్యోగాల నుంచి తొలగించడంతో సంభవిస్తున్న వరుస మరణాలను నిలుపుదలచేసి తిరిగి ఉద్యోగాలిచ్చేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళండమ్మా అంటూ బాధిత హెల్త్ అసిస్టెంట్లు మహిళా మంత్రులిద్దరిని కన్నీళ్లతో వేడుకున్నారు. రాష్ట్రంలోని రెండు వేర్వేరు జిల్లాల్లో జరిగిన ఈ వేడుకోలు కార్యక్రమ వివరాలను ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ సోమవారం సాయంత్రం పత్రికల వారికి వెల్లడించారు. విజయనగరం జిల్లా సాలూరులో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణిని, అనంతపురం జిల్లా పెనుకొండలో మరో మహిళా మంత్రి ఎస్.సవితను ఆ జిల్లాలోని ఉద్యోగాల నుంచి తొలగించబడిన హెల్త్ అసిస్టెంట్లు కలిసి, తెలంగాణా హైకోర్టు జీ ఓ 1207 ను డిస్మిస్ చేయడం, దానిని అనుసరించి ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 1200 మంది కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్లు ఉద్యోగాలు కోల్పోవడం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో 22 సంవత్సరాలనుండి విశేష సేవలందిస్తూ, కోవిడ్ వంటి కష్టకాలంలో ప్రాణాల్ని పణంగా పెట్టి మరీ విధి నిర్వాహణ చేస్తే, కోర్టు పేరుతో వున్నాపళంగా అర్థంతరంగా రోడ్డుమీదకు నెట్టేస్తే బ్రతికేదెల అని వారు ఘోల్లుమంటున్నారన్నారు. 50 ఏళ్ళు పైబడిన వయసులో ఉద్యోగాల తొలగింపుతో గత వారంలో ముగ్గురు గుండెలాగి పోయి ప్రాణాల్ని కోల్పోయారని తీవ్ర ఆవేదనగా చెప్పుకోవడంతో ఇద్దరు మహిళా మంత్రులు తీవ్రంగా స్పందించారు. మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ, ఈ విషయమై వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శితో మాట్లాడి, ముఖ్యమంత్రి దృష్టిలో పెడతానని భరోసా ఇచ్చారు. మరో మంత్రి సవిత మాట్లాడుతూ, ఇది చాలా బాధాకరం.. వందల మంది జీవితాలకు సంభందించిన ముఖ్యాంసమని, క్యాబినెట్ లో పెట్టి చర్చించి కీలక నిర్ణయం తీసుకోవాల్సిన ఆశంగా పేర్కొన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి న్యాయం జరిగేలా చూస్తానని మాటిచ్చారని వివరించారు.

# మంత్రి కొల్లు రవీంద్రను పరామర్శించిన వేదవ్యాస్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఇటీవల సోదరుడిని కోల్పోయిన మంత్రి కొల్లు రవీంద్రను ఆయన నివాసంలో సోమవారం కలసి పరామర్శిస్తున్న మాజి డిప్యూటీ స్పీకర్ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్

# రైతు ఫంక్షనరీ అవగాహన సదస్సు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** గ్రామంలో మండల వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణలో సోమవారం రైతు సేవా కేంద్రం గ్రామస్థాయి ఫంక్షనరీస్‌కు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల కేంద్రం డి ఆర్ సి చీఫ్ డిప్యూ టీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పిడిఏ మాధవి లత పాల్గొన్నారు. అవగాహన సదస్సు నిర్వహించారు. మౌనిష ఏడిఏ, డిఆర్‌సి మైలవరం ఏడిఏ, శ్రీనివా సరావు, ఇబ్రహీంపట్నం జి.కొండూరు మండలాల వ్యవసాయ అధికారులు సంధ్య శైలజ ఎం రామ్ కుమార్ ఏవోలు విజయాలు విహెచ్ఎలు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

**I, PUSHPA HANISHA SEEMAKURTHI, W/o.Ravi Teja Seemakurthi,** D.No. 32-15-136, Near Red Building, Moghalrajpuram, Vijayawada-520010, NTR Dist., I have changed my name from **PUSHPA HANISHA TIRIVEEDHI (Old name)** To **PUSHPA HANISHA SEEMAKURTHI (New name)** henceforth iam beeing called as **PUSHPA HANISHA SEEMAKURTHI** for all purposes.





## చికిత్స పొందుతున్న పాపకు డిప్యూటీ మేయర్ ఆర్థిక సాయం



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** తూర్పు నియోజకవర్గ 16వ డివిజన్ గాయత్రీ రోడ్‌లో నివసించే తోట నాగ వర్షిత ఇటీవల ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి పడి సీరియస్ కండిషన్‌లో ఉండగా రెయిన్ బో హాస్పిటల్ లో ఐసీయూలో చికిత్స పొందుతుంది. పాప తండ్రి ఆటో నడుపుతాడు జీవనం సాగిస్తూ ఉంటాడు. సోమవారం నాగ వర్షితని డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు కలిసి పరామర్శించి, పాప వైద్యఖర్చుల నిమిత్తం 15 డివిజన్ తరఫు నుండి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ మాట్లాడుతూ పాపకి ఇలా జరగడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటివరకు ఆ పాపకు ఎంతోమంది సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనుముల కుటుంబాన్ని పరామర్శించిన వేదవ్యాస్



**పెడన, మేజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏకైక టిడిపి మున్సిపల్ కౌన్సిల్ సభ్యురాలు కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ పరామర్శించారు. ఈ మేరకు వేదవ్యాస్ నాగమల్లేశ్వరి భర్త పూర్ణచంద్రరావును పరామర్శించారు. తమ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలరావు, టిడిపి నాయకులు, తదితరులు ఉన్నారు.

## వీరంకి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహణ



**పామర్రు మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం వీరంకి గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో గ్రా మ సర్పంచ్ కె.నాగేశ్వరమ్మ, ఎంపీపీ కె.వేద సుప్రజ, తహసిల్దార్ కె.నవీన్ కుమార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, పలువురు అధికా రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో వివిధ రకాల సమస్యల కు సంబంధించి ఐదు దరఖాస్తులు అందాయని తహసిల్దార్ నవీన్ కుమార్ తెలిపారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**నందిగామ, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండూరు గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పట్టాదారు పాస్ పుస్తకాలు కోసం పదిమంది రైతులు, భూ సర్వే కోసం ఏడుగురు రైతులు దరఖాస్తులు అందజేశారని తాసిల్దార్ నూతక్కి సురేష్ బాబు చెప్పారు. ఈ సదస్సులో రెవెన్యూ సిబ్బంది,ఆర్ ఐ వేణికుమారి, వీఆర్వో రతన్ బాబు, గ్రామ నాయకుడు తోట నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నవయసులోనే పెద్ద మనస్సు చాటుకున్న కాజా బ్రదర్స్



**గన్నవరం, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** అమెరికా లో ఉంటున్న అన్నదమ్ములు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రానికి సహాయం చేసి పెద్ద మనస్సు చాటుకున్న కాజా బ్రదర్స్ సంబంధించిన ప్రత్యేక కథనం. వివరాల్లోకి వెళితే సామాజిక బాధ్యతతో మానవత్వంతో స్పందించిన ఈ అన్నదమ్ములు ధాతృత్వం ఎంతోమంది బాలలకు స్ఫూర్తి, ఆదర్శం. అమెరికాలోని వాషింగ్ టన్ స్టేట్ ఒలింపియార్‌కు చెందిన అనురాగ్ కాజా (12) కాజా ప్రితిష్ (10) బ్రదర్స్ ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాల్లోని గన్నవరం దగ్గర దావాజీ గూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ సారథ్యంలో నిర్వహించబడుతున్న స్పందన మానసిక కేంద్రానికి తమ నాన్నమ్మ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విశ్రాంత ఆచార్యులైన వేములపల్లి అనురాధ, తమ తల్లిదండ్రులైన ఆరతి, విజయ్ రానా కాజా లతో కలిసి 2022 లో సందర్శించారు. బాల్యదశ నుండి అసాధారణ సమస్యలైన మానసిక, అంగ వైకల్యంతో గల విద్యార్థులను, వారికి శిక్షణ ఇస్తున్న నైపుణ్యం గల ఉపాధ్యాయ శ్రమను ఉచిత విద్యా, రవాణా, వైద్యం, భోజన సదుపాయాలు కల్పిస్తున్న ఆ సంస్థ సెక్రటరీ రజిత వెంకట్ యొక్క శ్రమను, ఆదరణ చూసి ప్రభావితులై ఈ కేంద్రం నిర్వహిస్తున్న వారిని నిస్సహాయలైన దివ్యాంగ విద్యార్థులకు సహాయపడాలిని ఆకాంక్షను పెంచుకున్నారు ఈ బాలురులు. అమెరికా లో వారికి పాఠశాల సెలవు దినాలలో పార్ట్ టైం ఉద్యోగాలు అయిన పెట్రోలు బంకులు, రెస్టారెంట్లు, గార్డెన్ పనులు మెదలైనవి చేసి, తమశ్రమతో లభించిన సొమ్మును కూడబెట్టి,ఈ స్పందన కేంద్రంలో ఉన్న మానసిక దివ్యాంగులకు కొంత ధన సహాయం చేసారు. ప్రతి సంవత్సరం తమ శ్రమతో ఆర్థిక సహాయం చేస్తామని అనురాగ్, ప్రితిష్ బ్రదర్స్ తెలిపారు. ఈ క్రమంలో వారు తాము శ్రమించి సంపాదించిన సొమ్మును ఇచ్చిన తీరును, వారు చూపిన మానవత్వం సానుభూతి ఒక దృఢమైన ఉదాహరణగా నేటి తరానికి నిలుస్తారు. అతి చిన్నప్రాయంలు వారి మనసులో అంకురిచిన దృఢసంకల్పంలో దివ్యాంగులకు సేవ చేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీకి తమవంత అండగా నిలవాలన్న మనోనిత్యంతో చదువుకుంటూనే అమెరికాలో ఖాళీ సమయంలో శ్రమ చేస్తూ కొంత నగదు కూడబెట్టి వారి మనోనిత్యాన్ని సంకల్పాన్ని గౌరవిస్తూ వారి తల్లిదండ్రులు, నాన్నమ్మ అండగా నిలిచారు చిన్న వయసులోనే, అనురాగ్, ప్రీతీష్ శ్రమ చేసి వారి నాన్నమ్మ విశ్రాంత ప్రొఫెసర్ వేములపల్లి అనురాధ చేతులమీదుగా సోమవారం నాడు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ వేములపల్లి అనురాధ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యత కలిగి తమవంతు సహాయం ఈ సమాజానికి చెయ్యవలసిన అవసరం ఎంతో ఉందని ఆమె అన్నారు. గన్నవరం ప్రాంతంలో దివ్యాంగుల కొరకు స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు వంటి గొప్ప సేవలు చెయ్యడం ఎంతో ప్రశంసనీయమని అనూరాధ అన్నారు. ఈ ప్రత్యేక అవసరాల గల పాఠశాలలో దివ్యాంగులకు ఎంతో ఓర్పు నేర్పు సహనంతో చేస్తున్న సేవలకు మా మనవళ్ళు అనూరాగ్, ప్రీతీష్ భాగస్వామ్యం అవ్వడం ఎంతో గర్వంగా ఉందని భవిష్యత్తులో మరింత అండగా ఉంటామని ప్రొఫెసర్ అనురాధ అన్నారు. మానసిక దివ్యాంగులను దృష్టిలో ఉంచుకొని మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరూ స్పందించి సహకారాలు అందించాలని ప్రొఫెసర్ వేములపల్లి అనురాధ పిలుపునిచ్చారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో కరోనా క్లిష్టమైన సమయంలో విజయవాడ పరిసర ప్రాంతాలలో సుమారు 20,000 మందికి సహాయం చేసిన తీరు ఎంతోమందిని కదిలించిందని, ఇటీవల విజయవాడలో బుడమేరు వరద సంభవించినప్పుడు ఆ సమయంలో వరద బాధితులకు చేసిన సహాయం ఎవ్వరూ మరిచిపోరారని ఇలాంటి సంస్థలకు మనమంతా అండగా నిలవవలసి సమయమని వేములపల్లి అనురాధ అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ అమెరికా దేశంలో ఉంటున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ వేములపల్లి అనూరాధ ముద్దుల మనవళ్ళు విజయరానా, ఆరతి ల కుమారులు అనురాగ్ కాజా, ప్రితిష్ కాజా లు చిన్నవయసులోనే ఎంతో పెద్ద మనస్సుతో ఎంతోమంది హృదయాన్ని తాకే విధంగా స్పందన మానసిక వికాస కేంద్రానికి శ్రమ చేసి దానితో వచ్చిన సొమ్మును సహాయం చెయ్యడం ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా, మార్గదర్శకంగా నిలిశారని భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు చెయ్యడానికి చిరంజీవి కాజా బ్రదర్స్ ఉన్నతమైన చదువులు అభ్యసించి అత్యుత్తమ స్దానంలో ఉండేలా భగవంతుని ఆశీస్సులు ఇవ్వాలని రజిత వెంకట్ ఆకాంక్షించారు. ఎంతో పెద్ద మనసుతో దాతృత్వం కలిగిన అనురాగ్, ప్రితిష్ వారి నాన్నమ్మ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో విశ్రాంత ఆచార్యులైన వేములపల్లి అనురాధ కి తల్లిదండ్రులైన అరతి,విజయ్ రానా కాజాకి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ రజిత వెంకట్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశలోనే ఎంతో పెద్ద మనస్సు కలిగి స్పందించే హృదయాలు అనూరాగ్ కాజా, ప్రీతీష్‌లను పలువురు అభినందనలు తెలిపారు.



## రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

### వెల్వడంలో సీసీ డ్రెయిన్ల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, ఎన్నికల సమయంలోనే రాజకీయాలు తప్ప, మిగతా సమయం అంతా అభివృద్ధిపైనే దృష్టి పెడుతున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం మండలం వెల్వడం గ్రామంలో సిమెంటు డ్రైనేజీ నిర్మాణ పనులకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు సోమవారం శంకుస్థాపన చేశారు. వెల్వడం గ్రామ ప్రముఖులు దాత డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి సొంత నిధులతో గ్రామం మొత్తం నూరుశాతం మిగిలిపోయిన సిమెంట్ డ్రెయిన్లను నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొన్నారు. వెల్వడం గ్రామ ప్రముఖులు, లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ జన్మభూమిపై మమకారంతో తన స్వగ్రామమైన వెల్వడంలో ప్రవాస భారతీయులు లకిరెడ్డి హనిమిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ ప్రజల తరపున హనిమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. లకిరెడ్డి కుటుంబ సేవలను కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఇతర గ్రామాల్లో కూడా ప్రవాస భారతీయులు ముందుకు వచ్చి వారిస్వగ్రామాల అభివృద్ధికి చేయూతనందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తాను

### కమిషనర్ రమణ బాబు



**నందిగామ, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘం పరిధిలో పురపాలక సంఘానికి సంబంధించిన ఏ సమస్య ఉన్న ఈ నంబర్ కీ 94914 96856 కాల్ చేయండి క్షణంలో మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు పరిష్కరిస్తానన్నారు. పట్టణంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు పారిశుద్ధ్య సమస్యలు డ్రైనేజీ సమస్యలు ఇంకా పురపాలక సంఘానికి సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే నన్ను కలవండి లేదా నాకు కాల్ చేయండి మీ సమస్యలు పరిష్కారం అయ్యేలా నేను చూస్తాను అన్నారు. ఏ సమస్య ఉన్న క్షణంలో పరిష్కరిస్తా పట్టణ పారిశుద్ధ్యనికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అదేవిధంగా త్రాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని డ్రైనేజీ సమస్యలు కూడా పరీష్కరిస్తున్నామని పట్టణంలో ప్రజలు సమస్యలు పరిష్కరించడానికె నేను ఉన్నానని కమిషనర్ ఇవి రమణబాబు తెలిపారు.

# పెదపారుపూడిలో నీటి సంఘాల అధ్యక్షులకు సత్కారం





**పామర్రు డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలంలో జరిగిన నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా జరిగాయని తహసిల్దార్ రంగారావు తెలిపారు. మండలంలో మొత్తం ఆరు నీటి వినియోగదారుల సంఘాలు ఉండగా అన్నింటికీ అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. నెంబర్ 38 వెంట్రప్రగడ సంఘానికి అధ్యక్షునిగా కూచిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా జాజుల నాగేశ్వరరావు, 39 పెదపారుపూడి సంఘానికి అధ్య క్షునిగా కాగిత లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా పత్తిపాటి సబితా దేవి, 40 భూషణగుళ్ళ సంఘానికి అధ్యక్షునిగా చలసాని నవీన్ చౌదరి, ఉపాధ్యక్షులుగా గొట్టపు సుబ్రహ్మణ్యం, 41 పాములపాడు సంఘానికి అధ్యక్షులుగా గుండ పనేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా బర్మా తారక రామారావు, 42 మోపర్రు సంఘానికి అధ్యక్షులుగా ఉజ్జినేని చంద్రశేఖర రావు, ఉపాధ్యక్షులుగా ఉప్పులేటి ఏసు ప్రేమయ్య, 51 యలమర్రు సంఘానికి అధ్యక్షులుగా చెరుకూరి రమేష్, ఉపాధ్యక్షులుగా వాకా శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహసిల్దార్ రంగారావు తెలిపారు. కాగా మండలంలో అన్ని నీటి వినియోగదారుల సంఘాలు ఏకగ్రీవం కావడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని యలమర్రులో ఎన్నికైన నూతన అధ్యక్షులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి(చంటి), కార్యదర్శి మసిముక్కు రాంబాబు, కృష్ణాజిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు సూరపనేని సత్యనారాయణ, మండలంలోని సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షులను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# భవానీ దీక్షల విరమణ పరిసర ప్రాంతాలు పరిశీలన సీపీ




**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఈ నెల 21 నుండి ప్రారంభమయ్యే భవాని దీక్షల విరమణ కార్యక్రమం ఈ నెల 25న జరుగు మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తుంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది భక్తులు అమ్మవారి మాలా ధారణ చేసి ఇరుముళ్లను (దీక్షా విరమణ) సమర్పించుకోవడానికి విజయవాడ వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, టెంపుల్ ఈ.ఓ. కే.ఎస్.రామారావు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి భవాని దీక్ష విరమణ సందర్భంగా భవానీలు అధిక సంఖ్యలో వచ్చిన సమయంలో సీతమ్మ వారిపాదాలు సమీపంలోని హోల్డింగ్ చేయు ప్రదేశాన్ని, కేశఖండన శాల, టాయిలెట్స్ పరిశీలించారు. ఈ ప్రదేసాలలోకి భవాని భక్తుల ఏవిధంగా ఎంట్రీ, ఎగ్జిట్ అవుతారు అనే విషయంపై క్షుణ్ణంగా పరిశీలించారు. హోల్డింగ్ చేయు ప్రదేశంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎ.డి.సి.పి. జి.రామకృష్ణ, ఏ.సి.పి.లు దుర్గారావు, బంగారు రాజు, ఇనస్పెక్టర్లు గురు ప్రకాష్, దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం అడ్డంకులు సృష్టించినా మాలల మహాగర్జన విజయవంతం



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అడ్డంకులు సృష్టించినప్పటికీ మాలల మహాగర్జన సభ విజయవంతమైందని అఖిల భారత మాలల సంఘం చైర్మన్, మాజీ ఐఆర్ఎస్ అధికారి ఉప్పులేటి దేవీప్రసాద్, జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపకుడు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, మాలల సభ వల్ల ఏం తప్పు జరిగిందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని అన్నారు. సభ నిర్వహణకు ప్రభుత్వం గ్రౌండ్ పర్మిషన్ ఇవ్వలేదనీ, బస్సులు ఇవ్వనివ్వలేదనీ ఆరోపించారు. సభకు మాల సోదరులను రాకుండా అడ్డుకున్నారనీ కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సహకరించకపోగా, అన్ని విధాలా వేధించిందనీ దుయ్యబట్టారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా సభకు ఉప్పెనలా మాల సోదరులు తరలివచ్చారనీ తెలిపారు. ఆగస్ట్ 1న వచ్చిన సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నామని, ఈ తీర్పును రద్దుచేయాలని కోరుతున్నామని అన్నారు. సుప్రీంకోర్టులో క్రిమిలేయర్ తీర్పును తాము వ్యతిరేకిస్తున్నామని, కూటమి ప్రభుత్వం ఆర్.ఆర్. మిశ్రా కమిషన్ ఏర్పాటు చేయడం తొందరపాటుగా చర్య అని పేర్కొన్నారు. తక్షణమే ఆర్.ఆర్. మిశ్రా కమిషన్ ను రద్దు చేయాలనీ, ఎస్సీలకు రిజర్వేషన్ శాతాన్ని 25 శాతానికి పెంచాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల శాతం పెంచితే వర్గీకరణ అవసరమే లేదన్నారు. దేశంలో మనువాదం వర్సెస్ రాజ్యాంగవాదం నడుస్తోందనీ, వర్గీకరణ పై వెనక్కి తగ్గకపోతే రాబోయే కాలంలో ఉద్యమం ఉధృతం అవుతుందనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ మహనీయుని విగ్రహం ఏర్పాటు చేసి ఎంతో గౌరవించారని, అలాంటి గొప్ప ప్రదేశంలో రైతు బజార్ పెట్టడం దుర్మార్గమని దుయ్యబట్టారు. రైతుబజార్ పెడితే ఆ స్థలం వ్యాపారస్థలంగా మారిపోతుందనీ తక్షణమే రైతు బజార్ ను తొలగించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. రాజ్యాంగంలో విభజన వాదం లేదనీ, వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అన్నారు. మంద కృష్ణమాదిగ మాటలు విని పోసపోవద్దని చంద్రబాబును కోరుతున్నామన్నారు.

టీడీపీలో గెలిచిన 14 మంది మాల ఎమ్మెల్యేల నోరు చంద్రబాబు నొక్కేస్తున్నారనీ, మా హక్కులను కాలరాయడానికి మీరెవరనీ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు.. మాలలు, మాదిగలకు మధ్య శతృత్వాన్ని రగిలిస్తున్నారనీ, రాష్ట్రాల్లోని ఉప కులాలన్నింటినీ కొట్టుకునేలా చేస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగను అడ్డం పెట్టుకుని దళితులకు రాజ్యాధికారం లేకుండా చేయాలని చూస్తున్నారనీ.. సుప్రీంకోర్టు ఆగస్ట్ 1న ఇచ్చిన జడ్జిమెంట్ ఉద్దేశం ఇదేనన్నారు. మోదీ, చంద్రబాబు,పవన్ వర్గీకరణపై ఒక్క అడుగు ముందుకేసినా పాతాళంలోకి తొక్కేస్తామని. హెచ్చరించారు. త్వరలోనే ఢిల్లీ స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వర్గీకరణపై చంద్రబాబు అడుగు ముందుకేసినా న్యాయపోరాటం చేస్తాం.. వీధిపోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాల సంఘాల నేతలు పంతగాని రమేష్, జై భీమ్ రావు భారత్ పార్టీ ప్రధాన కార్యదర్శి పరస సురేష్, మహిళా నేత మంచాల మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ ఆకస్మిక దాడులు



**విసన్నపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ వై.శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ కే వి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. మండల పరిదిలోనీ కొండపర్వ గ్రామంలో మూటము బాలమ్మ, ఆకుల ప్రభావతిల వద్ద నుండి 72 తెలంగాణ మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకొని వారి పై కేసు నమోదు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రామ శేషయ్య, కే.మధు, సిబ్బంది పాల్గొన్నారు,

## వైభవంగా కోటయ్య అయ్యార్యుల విగ్రహ ప్రతిష్ట



**పామర్రు డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం గరికపర్రు గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం లో సోమవారం నిర్వహించిన శ్రీ రామినేని కోటయ్య అయ్యార్యుల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, పామర్రుని యోజకవర్గ జనసేన ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామినేని వెంకట బసవ కుటుంబరావు, మూడే శివశంకరరావు తదితరులు పాల్గొన్నారు.



## తోట్లవల్లూరులో రెండు నీటి సంఘాలు ఏకగ్రీవం



**పామర్రు డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలంలో గల రెండు నీటి వినియోగదారుల సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహసిల్దార్ కుసుమకుమారి తెలిపారు. నెంబర్ 142 పెనమకూరు నీటి సంఘానికి అధ్యక్షులుగా రామినేని వెంకటరామయ్య, ఉపాధ్యక్షులుగా జొన్నల జగన్మోహన్ రెడ్డి, 185 వల్లూరు పాలెం సంఘం అధ్యక్షునిగా కాట్రగడ్డ రవీంద్ర, ఉపాధ్యక్షునిగా చాగంటి బసివిరెడ్డి ఎన్నికైనట్లు ఆమె తెలిపారు.

## ప్రజా ప్రతినిధులు, అధికారులకు శిక్షణ తరగతులు




**పామర్రు డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి పథకాలను గ్రామాల్లో పూర్తిస్థాయిలో చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎండిఓ వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ 2025 -26 సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష చేశారు. రెండు రోజులు పాటు జరిగే ఈ శిక్షణ తరగతులకు ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.



## శ్రీ నూకాలమ్మ తిరునాళ్ల సకల భక్తులకు, ప్రజానీకానికి కొంగు బంగారం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**చందర్లపాడు, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** చింతలపాడు గ్రామంలో ఆది వారం భక్తులు గ్రామస్తులు, కూటమినేతలతో కలిసి శ్రీ నూకాలమ్మ తిరునా ళ్ల మహోత్సవంలో ప్రత్యేక పూజలలో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పొందారు. ఈ సంద ర్భంగా సౌమ్య మాట్లాడుతూ అంగరంగ వైభవంగా చింతలపాడు నూకాల మ్మ తిరుణాల మూడు రోజులపాటు జరుగుతుందని దానిలో రెండో రోజు ప్రధానంగా అతి వైభవంగా కృష్ణ గుంటూరు రెండు జిల్లాల భక్తులు స్థాని కులు అమ్మవారికి వారి వారి కోరికలను వినతులను సమర్పిస్తారని కోరికలు తీరిన భక్తులు వారి మొక్కుబడులు కుటుంబ సభ్యులతో కలిసి తీర్చుకుంటా రని ఎంతో మహిమ గల నూకాలమ్మ అమ్మవారిని గ్రామస్తులు స్థానికులు వారి పాడిపంటలు అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని వేడుకుం టారని తెలి యజేస్తూ ఆ అమ్మవారి ఆశీస్సులు సకల సౌభాగ్యాలు రాష్ట్ర ప్రజానీకం పై ఉండాలని రాష్ట్రం త్వరితగతిన ఈ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చెందాల ని తంగిరాల సౌమ్య కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జల్లిపిల్లి రాణికి సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామానికి చెందిన జెల్లిపిల్లి రాణి గత కొంత కాలంగా అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గత నెలలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా స్థానిక శా సనసభ్యులు మండలి బుద్ధప్ర సాద్ చొరవతో నెలరోజుల వ్యవధిలోనే చికిత్స నిమిత్తం రూ.81,000ల మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాడికొండ చిన్నా మాట్లా డుతూ తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి జెల్లిపిల్లి రాణి చికిత్స నిమిత్తం 81 వేలు మంజూరవటానికు కృషి చేసిన అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కు చిన్నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, టీడీపీ నాయకు లు పావులూరి పసి, జిల్ల శ్రీనివాస్, తమ్మనప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీలో చేరిన వైసీపీ నేత సోమేశ్వరావు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామానికి చెం దిన వైసీపీ నేత తమ్మన సోమేశ్వరరావు సోమవారం ఎంపీటీసీ సభ్యులు తా డికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, దాసం రామకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. కొడాలి టీడీపీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, సీనియర్ నాయకులు పరు చూరి సుభాష్ చంద్రబోస్ తమ్మన సోమేశ్వరరావుకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపాలెం సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, మేక శ్రీనివాస రావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజ్ ఫిల్టర్ బెడ్స్‌కు మరమ్మత్తులు చేయాలి


**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాల గ్రామపంచాయతీ రక్షిత మంచినీటి పథకం సంబంధించి సమ్మర్ స్టోరేజ్ ఫిల్టర్ బెడ్స్ ను మరమ్మత్తులు చేయించి గ్రామ ప్రజలకు మంచినీరు అందించాలని బీసీ సంక్షేమ శాఖ ఉపాధ్యక్షులు అందజే జగదీష్ పేర్కొన్నారు. 11 వేల మంది జనాభా కలిగిన ఘంటసాల గ్రామపంచాయతీ 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నటువంటి మంచినీటి చెరువు లో గుర్రపు డెక్క, తూటికాడ, వేసుకొని నిరుపయోగంగా ఉందన్నారు. ఊర్లో దగ్గరలో ఉన్న చెరువు నిరుపయోగంగా వదిలేసి, గ్రామం అవతల దేవర కోట, బోళ్లపాడు 4 కిలోమీటర్ల దగ్గర నుంచి మంచినీరు తెచ్చుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందారు. 10 ఏళ్లుగా నిరుపయోగంగా 12 ఎకరాల విస్తీర్ణం ఉన్నటువంటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, ఫిల్టర్ బెడ్స్ తదితరాలు మర మ్మతులు చేయించి 4 నెలల్లో రాబోతున్నటువంటి వేసవి నీ దృష్టిలో పెట్టుకు ని గ్రామ ప్రజలకు మంచినీరు కొరత లేకుండా మంచినీటిని అందించాలని బీసీ సంక్షేమ శాఖ ఉపాధ్యక్షులు అందే జగదీష్ గ్రామపంచాయతీ కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తున్నదని, జిల్లా, డివిజన్, మండల, మున్సిపాలిటీ స్థాయి ల్లో మరింత యాక్టివ్ గా పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్ర శేఖర రావు అధికారులకు సూచించారు. కలెక్టరేట్లో సోమవారం డిఆర్వో మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 11, 12 తేదీల్లో ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల సమా వేశం నిర్వహించి, ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం సూచించిందన్నారు. ప్రభుత్వ ఆకాంక్షల మేరకు వివిధ శాఖలకు చెందిన అన్ని స్థాయిల్లో అధికారులు సానుకూల దృక్పథంతో వారికి అందిన గ్రీవెన్స్ క్షుణ్ణంగా చదివి, సమస్య తెలుసుకొని, మనస్ఫూర్తిగా వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతి సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయాల్లో నిర్వహించు మీకోసం కు వివిధ శాఖల మండల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. మండల, డివిజన్, మున్సిపాలిటీ స్థాయిలలో గ్రీవెన్స్ జిల్లా స్థాయికి వస్తున్నాయని, వాటి పరిష్కారానికి మరలా ఆయాస్థాయి అధికారులకు పంపడం జరుగుతున్నదని, క్రింది స్థాయిల్లోనే పరిష్కరిస్తే ఇక్కడ వరకు అర్జీదారులు రావలసిన అవసరం లేదని, కావున ఇకపై క్రింది స్థాయి లో పరిష్కరించవలసిన సమస్యలు ఇక్కడి వరకు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ శాఖల్లో కోర్టు కేసులు మానిటర్ చేయడానికి కలెక్టరేట్లో లీగల్ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు డిఆర్ఓ తెలిపారు.మీకోసం లో అర్జీలుగుడివాడకు చెందిన సంబంగి శివరంజని తన కూతురు భవ్య శ్రీ ( 19 సంవత్సరాలు,) వికలాంగుల పింఛను నెలకు 6 వేలు ఇస్తున్నారు, కానీ తన కూతురు మంచానికే పరిమితమైందని, 15 వేల పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఘంటసాల మండలం తెలుగురావు పాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో ఈక్రాప్ అయినట్లు తన ఫోన్కు మెసేజ్ వచ్చింది, ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళితే ఈ క్రాప్ కాలేదని, తన పేరు లేదని అంటున్నారని, ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కరించాలని కోరుతూ అచ్చంపాలెం గ్రామానికి చెందిన గాజుల లీన సాయి ప్రియ మీకోసం లో అర్జీ సమర్పించారు. 2015లో కప్పలదొడ్డి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న ఇద్దరు చేనేత కార్మికులకు ఇంత వరకు ఎక్స్గ్రేషియా అందలేదని, వెంటనే ఎక్స్గ్రేషియా ఇప్పించాలని కోరుతూ పేరిశెట్టి విగ్నేశ్వర రావు తదితరులు మీకోసం లో అర్జీ సమర్పించారు. కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డీవో కే స్వాతి డిఆర్ఓ తో పాటు మీకోసం లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావు, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఎం జయకుమార్, సర్వే ఏడి జోషీల తదితరులు పాల్గొన్నారు.

# శిథిలమైన చరిత్రను నేటి తరానికి అందించడమే లక్ష్యం



**నందిగామ, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** తెలుగు భాషే ప్రాణంగా రచనలు చేసిన గొప్ప సాహితీ వేత్త. 5సంవత్సరాలు కరోరదీక్షతో 10వ దశాబ్దం నుండి 14వ దశాబ్దం వరకు జరిగిన ఎన్నో రాజకీయ,సామాజిక, ఆర్థిక, సాం స్కృతిక కోణాలను పొందుపర్చిన కవి,రచయిత డాక్టర్ లగడపాటి సంగయ్య, 100సంవత్సరాల పాటు చరిత్రలో నిలిచిపోయే అద్భుతమైన పుస్తకం కాకతీయుల శాసనాలలో ఛందో వైవిధ్యం" లగడపాటి సంగయ్య రచనలకు పుస్తక రూపం ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం. లగడపాటి రచనలు అజరా మరంగా నిలుస్తున్నాయి.చరిత్రలో నిక్షిప్తమైన 143 శాసనాల పరిశోధన, 961పద్యాలను శాసనాల ద్వారా గుర్తింపు లగడపాటి సొంతం.. తెలుగు భాషా బలోపేతం చేసేందుకు తపిస్తున్నారు.తెలుగు భాషా అభివృద్ధికి నిస్వా ర్థంగా సేవ చేస్తున్న లగడపాటి సంగయ్యను కెవిఆర్ కళాశాల పూర్వపు విద్యా ర్థి, ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్ కలిశారు. ఈ సందర్భంగా లగడపాటిని శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ లగడపాటి సంగయ్య మాట్లాడుతూ నేటి తరం యువత తెలుగు భాషా ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి కృషిచేయా లని కోరారు.తెలుగు భాషా నాగరికత ఎంతో గొప్ప విలువలు కలిగి ఉందని, ఆనాటి శాసనలు,అప్పటి స్థితి గతులు కొంత మేరకైన నేటి యుగానికి అం దించాలనే ఆలోచనతోనే పరిశోధనలు చేస్తున్నానని అన్నారు.అయన రచన లలో కాకతీయుల శాసనలలో ఛందో వైవిధ్యం అనే పుస్తకం ఎంతో విలువై నదని చెప్పారు. త్వరలోనే తెలుగు భాష అభివృద్ధికి,వివిధ అంశాలను పొందు పర్చిన అనేక పుస్తకాల సమాహారానికి ప్రాణం పోయనున్నట్లు లగడపాటి సంగయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మాదిరాజు వెంకట సుబ్బారావు,అన్నవరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన విజయవంతంగా రెవిన్యూ సదస్సులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఇప్పటికీ ఏడు రోజులు పూర్తయిందని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. సోమవారం బుద్దాల పాలెం పంచాయితీలో గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్య క్షులు కుంచె దుర్గా ప్రసాద్,క్లస్టర్ ఇన్చార్జి లంకే శేషగిరి, డిప్యూ టీ తహశీల్దార్ సత్య,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,సర్వేయర్ రాజబాబుల ఆధ్వర్యంలో 7వ రోజు మీ భూమి-మీ హక్కు రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోపు మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8 వ తేదీ వరకు నెల రోజులకు పైగా నిర్విరామంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెవెన్యూ పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా రెవిన్యూ సిబ్బందిని సంప్రదించాల న్నారు. భూమి కొనుగోలు, దాన విక్రయము, భాగ పంపిణీలు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డులలో పేరు నమోదు చేసుకొనుట,పట్టాదారుడు మరణించిన వారి వారసులు రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొనుట వారసత్వపు ఆస్తిని భాగ పరిష్కారము ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవిన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొనుట, రెవెన్యూ రికార్డులలో పట్టాదారు పేరు తప్పులు ఉన్న ఎడల సరి చేసుకొనుటకు, పట్టా భూములు సెక్షన్ 22ఎ నిషేధిత భూముల జాబితాలో ఉన్నచో వాటిని తొలగించుట,సర్వే నెంబరు, సబ్ డివిజన్లో తప్పులు ఉన్నచో వాటి సవరణ కొరకు, పట్టా భూములు ఇనాం భూమిగా నమోదు అయినచో సవరణ, జా యింట్ ఎల్ పి ఎం విభజన, విస్తీర్ణములో వ్యత్యాసము ఉన్న యెడల సవరణ, గ్రామంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించుట,నీటి తీరువా డిమాండు సరిచేసుకొనుటకు, చెల్లించుటకు,రెవెన్యూ శాఖకు సంబంధించి జి ఎస్ డబ్ల్యు ఎస్ లో గల 100 రకాల పౌర సేవలను ఉచితంగా వినియోగించుకొనుట మొదలగు సమస్యలు పరిష్కరించబడ తాయని తెలిపారు. పేద వాడికి రెవిన్యూ సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో కాగిత శ్రీరామ్, కొక్కు రామాంజనేయులు, లక్ష్మణ, లంకే హరి, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# టెక్స్ట్ బుక్ చదివితే సబ్జెక్టు అర్థమవుతుంది





**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** టెక్స్ట్ బుక్ చదివితే సబ్జెక్టు అర్థమవుతుంది, కావున టెక్స్ట్ బుక్స్ లను చదవటం అలవాటు చేసుకోవాలని, విషయ జ్ఞానం పెంపొందించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు సూచించారు. అఖిల భారత చేతి వ్రాత, గ్రాఫాలజీ అసోసియేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో 2024 జులై 14న దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయస్థాయి చేతిరాత పోటీలలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖం అనేది మనస్సు యొక్క సూచిక, చేతి వ్రాత చూస్తే క్యారెక్టర్ తెలుస్తుందనే నానుడి ఉంది. రైటింగ్ ప్రాక్టీస్ రాను రాను తగ్గుతున్న పరిస్థితులలో హ్యాండ్ రైటింగ్ పోటీలు విద్యార్థుల్లో విద్యపట్ల ఆసక్తిని, స్ఫూర్తిని కలిగిస్తుంది అన్నారు. ఐఏఎస్ పరీక్షలు రాసేటప్పుడు హ్యాండ్ రైటింగ్ క్లాసులకు తాను వెళ్లిన విషయం కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. మంచి చేతి వ్రాత తో పాటు వేగంగా రాయడం, రాసింది అర్థం కావాలని అప్పుడే విజయం సాధిస్తారని, ఐఏఎస్ వంటి పరీక్షల్లో ఐదు నిమిషాల్లో ఒకటిన్నర పేజీలు రాయాల్సి ఉంటుందని అన్నారు. బాల్యంలోనే చేతివ్రాత పట్ల ఆసక్తి కలిగి నేర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని, మీ చేతి వ్రాత లాగానే మీ భవిష్యత్తు కూడా బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. విజేతలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ మార్కులే జీవితం కారాదని, విషయ జ్ఞానం అవగాహన ముఖ్యమని అందుకు టెక్స్ట్ బుక్స్ చదవటం అలవాటు చేసుకుని సబ్జెక్టు పై పట్టు పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. తద్వారా లాంగ్వేజ్ ఇంప్రూవ్ అవుతుందని, సొంతంగా రాయడం అలవాటు అవుతుందన్నారు. అఖిలభారత చేతి వ్రాత అండ్ గ్రాఫాలజీ అసోసియేషన్ కార్యదర్శి పి భువనచంద్ర మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ పోటీలలో 3 లక్షల మంది పాల్గొన్నారని, జాతీయస్థాయిలో జిల్లాకు చెందిన 5 మంది విద్యార్థులు గెలుపొందగా, వీరితోపాటు రాష్ట్ర, జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు మెడల్స్ అందజేసినట్లు తెలిపారు. ఆయా పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపీ వైద్యులు పేర్ని మధుసూదన రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు చల్లపల్లికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు పేర్ని మధుసూదన రావు కుటుంబ సభ్యులను వారి సోదరులు వీర వెంకట సత్యనారాయణ, మాధవేంద్ర రావులను సోమవారం పరామర్శించారు. వీరి మాతృమూర్తి భోగేశ్వరమ్మ (80) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింహాద్రి రమేష్ బాబు మధుసూదనరావు నివాసానికి వెళ్లి తొలుత భోగేశ్వరమ్మ చిత్రపటం వద్ద పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం భోగేశ్వరమ్మ కుమారులు, వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.




## ప్రతి ఒక్కరూ విద్యుత్ను పొదుపు చేయాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ విద్యుత్తును పొదుపు చేయాలని విద్యుత్ శాఖ డిఈఈ నడకుదుటి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యుత్ పొదుపు పై అవనిగడ్డ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డి ఈ ఈ మాట్లాడుతూ విద్యుత్ పొదుపులో భాగంగా స్టార్ రేటింగ్ గృహోపకరణాలు ఉపయోగించాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో సోలార్ ఎనర్జీ ప్యానెల్ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంధన పొదుపుతో పాటు రోజువారి అవసరాలకు విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. కిలోవాట్కు రూ.30 వేలు రెండు కిలోవాట్ లకు రూ.60వేలు, మూడు కిలోవాట్లకు రూ.78వేలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని విద్యుత్ పొదుపు చేయాలని సూచించారు. ఇంధనం పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దం అంటూ ర్యాలీగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎఈఈ ఎస్వివి సత్యనారాయణ, నాగాయలంక, కోడూరు ఏఈఈలు రాజు, గోపీచంద్, అవనిగడ్డ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్లల్లో మేధో శక్తికి చెస్ దోహదం



**గన్నవరం, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం కేసరపల్లి సాయి శ్రీనివాస నగర్ కాలనీ లో చెస్ మాస్టర్ గోలి సంధ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంధ్య చెస్ ( ఆడపిల్లలకు) క్లబ్ ను కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ కాకరాల ప్రశాంత్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ.. చెస్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని, భారతదేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ కూడా ఇప్పుడే ఆ రంగంలోకి అడుగుపెట్టి దూసుకువెళుతుందన్నారు. చెస్ క్రీడకు రెండువేల సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. ఈ క్రీడ వ్యాప్తికి ఆడపిల్లలు ఎంతో కృషి చేయాలన్నారు. ఈ క్రీడలో రాణిస్తే చాలా ప్రయోజనాలు ఉన్నాయని, భవిష్యత్తు ఎంతో బాగుంటుందని చెప్పారు. పిల్లల్లో మేధో శక్తిని పెంపొందించడానికి, జాతీయస్థాయిలో గుర్తింపు పొందడానికి ఉపయోగపడుతుందని వివరించారు. హిమజా కన్స్ట్రక్షన్స్ ఎండి చలసాని నాగ సురేష్ మాట్లాడుతూ.. విమానాశ్రయానికి అతి దగ్గరలో ఉన్న కేసరపల్లిలో ఆడపిల్లల కోసం చెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయం. చిన్నారులంతా చెస్ పై దృష్టి పెట్టి దేశానికి, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. జాతీయ చెస్ క్రీడాకారిణి సంధ్య మాట్లాడుతూ.. ఆడపిల్లలను చెస్లో నిష్ణాతులుగా తయారు చేయడం ద్వారా వారికి ఉజ్వలమైన భవిష్యత్తు అందించడానికి బాటలు వేస్తామన్నారు. ప్రముఖ వ్యాపారవేత్తలు పొట్లూరి బసవరావు, చలసాని నాగ సురేష్ సహకారంతో చెస్ క్లబ్బును అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. సభాధ్యక్షులుగా మధు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కేసరపల్లి సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక, చెస్ క్రీడాకారులు అక్రమ్, నిహారిక, వ్యాపారవేత్త నల్లా పవన్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం అతిధులను సన్మానించారు.



## బుల్లెట్ ధర్మారావుని సన్మానించిన రంగా అభిమానులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా మచిలీపట్నంలో వంగవీటి మోహన రంగా అనుచరులు, ఆంధ్ర తెలంగాణ రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు జనసేన పార్టీ నాయకులు,బుల్లెట్ ధర్మారావు ని మచిలీపట్నంలో ఆయన స్వగృహంలో తిరుపతి జిల్లాకి చెందిన రంగా అభిమానులు, కాపు సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను పట్టు శాలువాతో ఘనంగా సన్మానించి, శ్రీ కాళహస్తేశ్వర స్వామి వారి ప్రసాదములు ప్రపంచ ఖ్యాతి చెందిన శ్రీకాళహస్తి పాలకోవా ను ధర్మారావుకి బహూకరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో రంగా అభిమానులు, మెగా ఫ్యామిలీ అభిమానులు, కుల మతాలకు అతీతంగా అధికంగా ఉన్నందున తిరుపతి జిల్లాకు రాధా రంగా మిత్రమండలి నూతన కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అందుకు బుల్లెట్ ధర్మారావు అంగీకరించి త్వరలో అందరితో సంప్రదించి తిరుపతి జిల్లాకు అన్ని నియోజకవర్గాలను కలుపుకొని నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లాకి చెందిన శ్రీకాళహస్తి, రేణిగుంట, చంద్రగిరి, సత్యవేడు, నాయుడుపేట,సూళ్లూరుపేట. నియోజకవర్గాలకు చెందిన నాయకులు దేపూరు భాస్కర్, గరికపాటి చంద్రశేఖర్ బాబు, అరిగల వేణుగోపాల్ నాయుడు, కలపాటి మోహన్ రావు, పగడాల ప్రతాప్, బసవయ్య,పాలెం రవి, సుబ్రహ్మణ్యం(సుబ్బు) తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో జుజ్జూరు దేవాలయాలు



**వీరులపాడు డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** శివాలయాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న జుజ్జూరు గ్రామ పెద్దలు కాపా రాంబాబు దీనికి తోడ్పాటుగా సరైన సలహాలు సూచనలతో మాదల కోటయ్య అమరా మోహన్ రావు పమిడిమర్రి జగన్మోహన్రావు మరెన్నో సూచనలు చేసి శివాలయంలోని రెండు గదులు వేస్తే బాగుంటదని రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన గ్రామ పెద్దలు అయినటువంటి ప్రముఖ ఆర్యవైశ్యులు సోమ సుందర్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆ రెండు రూములకు అయ్యే ఖర్చు మొత్తం సుందర్ రావు నేను యిస్తాను అని చెప్పి నిర్మించేటువంటి గదులకు భూమి పూజా కార్యక్రమం ఈ రోజు జరిగింది. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నో రాబోయే రోజుల్లో చేస్తామని ఈ దేవాలయాలకి అభివృద్ధి కమిటీ వేసి జుజ్జూరులోని దేవాలయాలన్నీటిని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని చెప్పి ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు.... ఈ కార్ర్యమంలో పమిడిమర్రి జగన్ గోపిసెట్టి కోటయ్య, శ్రీను,, గ్రామ పెద్దలు యువకులు రైతు సోదరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ కరపత్రాలు స్టిక్కర్లు పంపిణీ కార్యక్రమం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్నాటి, వెంకటస్వామి నాయుడు ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు బూరగడ్డ శ్రీనాథ్ సూచనల మేరకు సోమవార హైందవ శంఖారావ సభ కరపత్రాలు, స్టిక్కర్స్ చల్లపల్లి ప్రఖండలోని చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల అధ్యక్షులకు పంపిణీ కార్యక్రమం చల్లపల్లి ప్రకండ అధ్యక్షులు అడపా రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత సేవ ప్రాంత సహ ప్రముఖ్ లింగం బసవ శంకర్రావు, చల్లపల్లి ప్రఖండ కార్యవర్గ సభ్యులు కోశాధికారి కొమ్మూరి ప్రతాప్, మాతూరి వెంకట సుబ్బారావు, మోపిదేవి శ్రీనివాసరావు, ఆర్ ఎస్ ఎస్ ఖండ కార్యవాహ భవాని శంకర్, మోహిదేవి మండల అధ్యక్షులు అరజా ఏడుకొండలు, చల్లపల్లి అధ్యక్షులు సూధాని సత్యనారాయణ,చల్లపల్లి మండల ప్రముఖ్ పామర్తి శ్రీనివాసరావు, చల్లపల్లి గ్రామ ప్రముఖులు బొందలపాటి శివప్రసాద్, తమ్మన ప్రసాద్, రావులపల్లి రామ్మోహన్ రావు, మంగళాపురం గ్రామానికి చెందిన ధనలక్ష్మి భజన సమాజం,రాముడు పాలెం గ్రామానికి చెందిన మండవ మాధవి భజన సమాజం, పెద్దకళ్లేపల్లి గ్రామ ఇస్కాన్ సభ్యులు గుమ్మడి నరసింహారావు,అయ్యప్ప మాలదారులు, చల్లపల్లి జనసేన నాయకులు, స్థానిక హిందూ బంధువులు పాల్గొన్నారు.

# బీసీల జీవితాల్లో వెలుగులు నింపిన తొలి రాజకీయ నేత అన్న ఎన్టీఆర్





**బీసీల పక్షపాతి తెలుగుదేశం పార్టీ మాత్రమే...**

**ఆంధ్రప్రదేశ్ గౌడ అభివృద్ధి - సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి**

**పామర్రు డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** భారతదేశ రాజకీయాల్లోనే బీసీలకు రాజ్యాధికారం అనే ఆలోచనకు బీజం వేసి, ఆంధ్ర ప్రదేశ్ లో బిసీలకు గుర్తింపు తెచ్చి, జీవితాల్లో పెను మార్పులు తీసుకువచ్చిన ఒకే ఒక్క పార్టీ తెలుగుదేశం మాత్రమే అని ఆంధ్రప్రదేశ్ గౌడ అభివృద్ధి- సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరైన వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ బీసీ సోదరుల ఐక్యత వర్ధిల్లాలని, బీసీలంతా ఏకమై తమ న్యాయమైన హక్కులను – అవకాశాలను అందుపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటినుండి నేటి వరకు బీసీల పక్షపాతిగా కొనసాగుతున్నదని, ఇదే స్పూర్తిని కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నదని వివరించారు. రాబోయే ఐదేళ్ల కాలంలో అన్ని రంగాల్లో బీసీలు అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూచిపూడి సత్తిబాబు, పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, మంత్రి వాసంశెట్టి సుభాష్ మంత్రి కందుల దుర్గేశ్, రాజమండ్రి నియోజకవర్గ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, తాతా జయప్రకాష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్వమంతా వ్యాపించిన దత్తాత్రేయునికి దిక్కులే అంబరం !

**ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్ ఆంజనేయులు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మేడి చెట్టులో నీరు పోసి పసుపు కుంకుమలు వేసి ప్రమిదలో మూడు వత్తులు వేసి వెలిగిస్తే దత్తాత్రేయుని అనుగ్రహం లభిస్తుందని స్మరిస్తేనే ఆయన అనుగ్రమం కలుగుతుందని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్.ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. మార్గశిర మాసం పౌర్ణమి రోజున ఆదివారం ఉదయం హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో దత్తాత్రేయ జయంతి ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి విగ్రహ దాత వాకాడ రామ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ అభిషేకం నిర్వహించారు. ఆలయ పాలక వర్గం సభ్యులు ఏనుగుల కృష్ణా రెడ్డి శ్రీదేవి దంపతులు, ఆలయ భక్త బృందం సూర్యనారాయణ మూర్తి, సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాల్గొన్నారు. దత్తాత్రేయ స్వామి అవతారం విశిష్టత గురించి వివరించిన ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు విష్ణువు మధ్యలో అటు ఇటూ బ్రహ్మ మహేశ్వరులు వుంటారు. ఆయన శంఖం, చక్రం, గదా, పద్మ, త్రిశూలం, ఢమరుకం, కమండలం, అక్షమాల జప మాల ధరించి వీరాసనం అంటే ఎడమ తొడపై కుడికాలిని వేసుకుని తన రెండు పాదాలను కనిపించేలా కూర్చోవడం వీటితో పాటు తన చుట్టూ నాలుగు కుక్కలు వుంటాయి. అవి నాలుగు వేదాలకు ప్రతీక. ఇక దూరంగా ఆవు వుంటుంది. ఇది ఉపనిషత్తులకు సూచిక. దత్తుడు ధరించిన ఆయుధాలు శత్రు సంహారానికి కాదు. కేవలం జ్ఞాన మార్గాన భక్తులను ఉద్ధరించడానికి మాత్రమే ! ఈ అవతారం జ్ఞానవతారం. దత్తాత్రేయ స్వామిలో చంద్రుడు, మహా విష్ణువు, దూర్వాస మహాముని అంశాలున్నాయి. దత్తాత్రేయుడు దిగాంబరుడు అంటారు. ఆయన కట్టడానికి వస్త్రం సరిపోదు. విశ్రమంతా వ్యాపించిన ఆయనకు దిక్కులే అంబరం అంటే వస్త్రం. అత్రేయుడు అంటే అత్రి,అనసూయ కుమారుడు. అంతంలేని అవతారం ఆయనది. ఆయనను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని, సకల దోషాలు తొలగి పోతాయని వివరించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 73 ఫిర్యాదులు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 73 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్క రించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. అం దిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 20, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 10, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 06, భూవివాదాలకు సంబంధించినవి 19,, వివిధ మోసాలకు సంబంధించినవి 08,ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘట నలకు సంబంధించినవి 10, మొత్తం 73 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్. ఉదయారాణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.







## వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తను పరామర్శించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అవినాష్

**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పుట్రెల గ్రామానికి చెందిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త బేతంపూడి గిద్యోను గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పరిస్థితి తెలుసుకున్న వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ సోమవారం పుట్రాల గ్రామానికి చేరుకుని గిద్యోనును పరామర్శించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పంపిన లక్ష, రూపాయల నగదు. పార్టీ నాయకులు అందించిన లక్ష రూపాయల నగదు మొత్తం రెండు లక్షల రూపాయల నగదును గిద్యోను కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు న్యాయ పరంగా పార్టీ అండగా వుంటుందన్నారు. 2029లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపు కాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పామర్రు డిసెంబర్ 16 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు చిలుకూరి సాంబశివరావు కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకల్లో పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాస రావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడిలో ఎమ్మెల్యే





**పామర్రు డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలోని శ్రీచెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం జరిగిన అయ్య ప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో కుమార్ రాజా ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు ఆశీర్వచనం అందించారు. అనంతరం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వారి దీక్షా యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999